# ఎన్నికల ప్రకటన

## ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నెం. 3127, రాజమండ్రి-4

ఫోన్ : 0883 2442846, 2478027, 2473550, ఫ్యాక్స్ : 2463468,
e-mail : arcobank_rjy@yahoo.co.in, visit us at : www.aryapurambank.com, mobile site :m.aryapurambank.com

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము మరియు నిబంధనావళి 1964ననుసరించి, జిల్లా కలెక్టర్ (కో-ఆపరేషన్) మరియు జిల్లా ఎన్నికల అథారిటీ, కాకినాడ వారి ఉత్తర్వులు రి.క.నెం. 3643/2012-డి, **ది.18.11.2013** తేదీ ప్రకారం **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నెం. 3127, రాజమండ్రి** యొక్క పాలకవర్గ సభ్యుల ఎన్నికల క్రింది నిర్దేశించిన ప్రకారం రహస్య బ్యాలెట్ పద్ధతిన జరుపబడునని సభ్యులందరకు ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

**పోలింగు తేది :**

**29.12.2013 ఆదివారం** ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల నుండి ఎస్.కె.వి.టి.ఎయిడెడ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు,దానవాయిపేట, రాజమండ్రి మరియు అదే ఆవరణలోని ఎస్.కె.వి.టి. డిగ్రీ కళాశాలలో ఆనందగార్డెన్స్, రాజమండ్రిలో జరుగను.

**ఎన్నిక జరుపవలసిన స్థానములు :**

| | |
|---|---|
| పాలకవర్గ సభ్యులు | : 12 (పన్నెండు) వాటిలో |
| రాజమండ్రి స్థానికము | : 10 (పది) |
| రాజమండ్రి స్థానికేతరములు | : 02 (రెండు) **కాకినాడ, తాడేపల్లిగూడెం, దివాన్‌చెరువు బ్రాంచిలు గ్రూపులు** |

**ఎన్నికల కార్యక్రమము**

| | | | |
|---|---|---|---|
| 1. | నామినేషన్ల స్వీకరణ | **21.12.2013 శనివారం** ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు | ప్రధాన కార్యాలయం ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వద్ద, రాజమండ్రి |
| 2. | నామినేషన్ల పరిశీలన | **22.12.2013 ఆదివారం** ఉ॥ 10 గం॥ల నుండి పూర్తి అగువరకు | |
| 3. | నామినేషన్ల ఉపసంహరణ | **23.12.2013 సోమవారం** సా॥5 గం॥ల వరకు | |
| 4. | నామినేషన్ల తుది జాబితా | **23.12.2013 సోమవారం** సా॥ 5 గం॥ల తర్వాత పోటిలోఉన్న అభ్యర్ధులకు చిహ్నాములు కేటాయించబడును. | |
| 5. | పోలింగు తేది | **29.12.2013 ఆదివారం** ఉ॥ 8 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు | ఎస్.కె.వి.టి. ఎయిడెడ్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్,దానవాయిపేట మరియు అదే ఆవరణలోని ఎస్.కె.వి.టి. డిగ్రీ కళాశాల, ఆనందగార్డెన్స్, రాజమండ్రి స్థానిక ఇతర గ్రూపులోను పోలింగ్ మాత్రమే కాకినాడ, తాడేపల్లిగూడెం, దివాన్‌చెరువు మరియు బ్రాంచ్‌లు కార్యాలయం నందు |
| 6. | ఓట్ల లెక్కింపు | **30.12.2013 సోమవారం** ఉ॥8 గం॥ల నుండి | |
| 7. | ఫలితముల ప్రకటన | **30.12.2013 సోమవారం** ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తరువాత | |
| 8. | ఆఫీసు బేరర్లు ఎన్నిక | **31.12.2013 మంగళవారం** ఉ॥ 8.00 గం॥ల నుండి ప్రధాన కార్యాలయం ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వద్ద, రాజమండ్రి. | |

**షరా :** ఓటర్లు విధిగా బ్యాంకు వారిచే జారీ చేయబడిన ఫోటో గుర్తింపు కార్డులను ఓటింగు సమయము నందు చూపవలసియుండును. అర్హత గల సభ్యుల / ఓటర్ల జాబితా ది. ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం యొక్క నోటీసు బోర్డు నందు ప్రకటించడమైనది.

## ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థులకు సూచనలు

నామినేషన్లు స్వీకరణ తేదీ **21.12.2013 శనివారం** ఉ.10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల లోగా అభ్యర్థులు చెల్లించవలసిన నామినేషను రుసుమును నగదు రూపములో చెల్లించి, నిర్దేశిత పద్ధతులలో ఫారమ్-2 నందు నామినేషన్ దాఖలు పరచవలెను. నామినేషను పత్రములు ఎన్నికల అధికారి లేదా బ్యాంకు కార్యదర్శి నుండి ఉచితముగా పొందవచ్చును.

| **నామినేషను రుసుము** | **అభ్యర్థుల చెల్లించవలసిన రుసుము** | | | |
|---|---|---|---|---|
| | ఎస్.సి | ఎస్.టి | బి.సి. | ఇతరులు |
| **పాలకవర్గ సభ్యత్వ పదవులకు** | రూ.200 | రూ.200 | రూ.400 | రూ.1000 |

★ పోటీ చేయగోరు అభ్యర్థులు ఓటు హక్కు కలిగియుండి ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 21-ఎ మరియు 21-ఎఎ అధికరణలలో తెలుపబడిన అనర్హతలు కలిగియుండరాదు.

★ రుసుము మినహాయింపు కోరువారు తమ కుల ధృవీకరణ పత్రములను రెవెన్యూశాఖలోని సంబంధిత అధీకృత అధికారి వద్ద నుండి పొంది నామినేషను పత్రముతో సహా జతపరచవలెను. (జి.ఒ.యమ్.ఎస్.నెం.58 సోషల్ వెల్ఫేర్ (5) డిపార్టుమెంటు, తేదీ 15.05.1997)

★ బ్యాంకు ప్రధాన కార్యాలయము నందు ఏర్పాటు చేయబడు ప్రత్యేక కౌంటరు నందు 21.12.2013 తేదీన నామినేషను రుసుమును నగదు రూపమున చెల్లించి తగిన రశీదును పొంది, సదరు రశీదును నామినేషను పత్రముతో జతపరచి, ఎన్నికల అధికారికి దాఖలు చేయవలెను.

★ నామినేషను రుసుము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

★ అభ్యర్థి ప్రతిపాదనకుడు (ప్రపోజర్) మరియు బలపరచివారు (సెకండరు) కూడా బ్యాంకు యొక్క అర్హత గల ఓటరై ఉండవలెను.

★ ఓటర్ల జాబితాలోని ఒక సభ్యుడు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులలో ఒక్కరిని మాత్రమే ప్రతిపాదించుట లేదా బలపరచుట చేయవలెను.

★ నామినేషను దాఖలు చేయువారు స్వయముగా ప్రతిపాదకునితో లేదా బలపరచిన వారితో వచ్చి నిర్ధేశిత సమయంలో లోపల నిర్ధేశిత తేదీ, స్థలము నందు నామినేషను వేయవలెను.

★ నామినేషను ఉపసంహరించుకొనగోరు అభ్యర్థి తేదీ 23.12.2013 సోమవారము సాయంత్రం 5 గం॥ల వరకు ఉపసంహరణ పత్రమును ఫారం – VI లో స్వయముగా ఎన్నికల అధికారికి అందచేయవలెను.

★ నామినేషను ఉపసంహరణ అనంతరము పోటీ వున్న యెడల వారికి కేటాయింపబడు ఎన్నికల గుర్తులు అభ్యర్థుల పేర్లు తెలుగు అక్షర క్రమమునను సరించి రిజిస్ట్రారు వారిచే అనుమతించబడిన వరుస క్రమములో మాత్రమే కేటాయించబడును. అభ్యర్థులు వారికి సమ్మతమైన గుర్తులు కేటాయింపునకు అనుమతించబడదు.

★ పోటీయున్నచో పోలింగ్ రోజు ఏజెంట్లును బ్యాంకులో సభ్యులుగా ఉన్నవారిని మాత్రమే అనుమతించబడును.

ఎన్నుకోబడివలసిన స్థానములు సంఖ్యకంటే ఉపసంహరణల అనంతరము పోటీలో నిలచి వున్న తుది నామినేషన్ల సంఖ్య అధికముగా ఉన్నచో ది. 29.12.2013న దానవాయిపేటలోన ఎస్.కె.వి.టి. ఎయిడెడ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు మరియు అదే ఆవరణలో యున్న ఎస్.కె.వి.టి. డిగ్రీ కళాశాల, ఆనందగార్డెన్స్, రాజమండ్రి నందు ఉదయం 8 గం॥ల నుండి సాయంత్రం 5 గంటల వరకు రహస్య బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహించబడును. తేదీ 30.12.2013న నోట్ల లెక్కింపు పూర్తి అయిన పిదప ఫలితములు ప్రకటించబడును. ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం నందు ది. 31.12.2013 ఉదయం 8 గంటల నుండి పాలకవర్గ సభ్యులు సమావేశములో కమిటీ కార్యవర్గ సభ్యుల ఎంపిక జరుపబడును.

ఇతర వివరములకు ఎన్నికల అధికారిని గాని, బ్యాంకు సెక్రటరీని గాని సంప్రదించవచ్చును.

**(సం) ఎ. రాధాకృష్ణారావు**
డివిజనల్ సహకార అధికారి, అమలాపురం
మరియు ఎన్నికల అధికారి,
ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నెం. 3127. రాజమండ్రి.

రాజమండ్రి

తేది : 12.12.2013

| | |
|---|---|
| **ఫోర్ట్ గేట్** | : 8-24-64, భాగ్యలత బిల్డింగ్స్, పాత కూరగాయల మార్కెట్ ఎదురుగా, రాజమండ్రి, ఫోన్ : 0883 2475682 |
| **తాడితోట** | : 36-5-17, ఇన్నీసుపేట, సాయికృష్ణ థియేటర్ ఎదురుగా, రాజమండ్రి, ఫోన్ : 0883 2469654 |
| **కాతేరు** | :64-35-7, కోరుకొండ రోడ్, రాజా థియేటర్ ఎదురుగా, రాజమండ్రి, ఫోన్ : 0883 2442782 |
| **స్వరాజ్య నగర్** | : 2-42-50/1, ఆల్కట్ గార్డెన్స్, ఐఎల్‌టిడి జంక్షన్, రాజమండ్రి, ఫోన్: 0883 2421823 |
| **జె.ఎన్. రోడ్** | : 79-2-20/1, తిలక్ రోడ్, సాయిబాబా గుడి ఎదురుగా, రాజమండ్రి, ఫోన్ : 0883 2466084 |
| **కాకినాడ** | : 20-1-44, సుభాష్ రోడ్, ఎస్.ఆర్.ఎమ్.టి. మెయిన్ రోడ్ ఎదురుగా, కాకినాడ, ఫోన్: 0884 2370710 |
| **తాడేపల్లి గూడెం** | : 2-1-11(6) 1,2, ఎన్.టి.ఆర్. సెంటర్, తాడేపల్లి గూడెం , ఫోన్ : 08818 224544 |
| **దివాన్ చెరువు** | : 1-323, దివాన్ చెరువు, రాజమండ్రి రూరల్, ఫోన్ : 0883 2442772 |
| **అమలాపురం** | : 3-2-16, బ్యాంక్ స్ట్రీట్, కూచిమంచి అగ్రహారం, అమలాపురం |
| **భీమవరం** | : 22-10-39, తాటపర్తి వారి స్ట్రీట్, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, భీమవరం. |